BHARATH SAMACHAR DIGITAL

24, మే 2024, శుక్రవారం భారత్ సమాచార్

వర్షం కురిసిన రాత్రి... కూరగాయల ముచ్చట్లు



భారత్ సమాచార్, 'అక్షర' ప్రపంచం ;

వర్షం కురిసి నిలిచిపోయిన ఓ రాత్రి కూరగాయలు అన్ని ఇలా ముచ్చట్లు పెట్టుకున్నాయి...

గోంగూరకి అహం ఎక్కువ,
ఎందుకంటే తాను గుంటూరు వాసినని...

తోటకూరకి వయ్యారం ఎక్కువ,
ఏందుకంటే నవనవ లాడతానని ...

పొట్లకాయకి పాగరు ఎక్కువ,
ఎందుకంటే ఐదడుగులు ఎత్తు అని...

చిక్కుడుకు చికాకు ఎక్కువ,
ఎందుకంటే తనని గోరుతో గోకుతారని...

కందకి..వెటకారం ఎక్కువ,
ఎందుకంటే తనకి లేని దురద కత్తిపీటకి వచ్చిందని...

చేమకు చిమచిమలు ఏక్కువ,
ఏందుకంటే కూర – పులుసు – fri గా ఉపయోగ పడతానని ...

పేండలానికి పేంకితన0 ఏక్కువ,
కత్తిపీటతో తరూగూతారని ...

మునగకాయకి మురిపం ఏక్కువ,
మగవారికి దివ్య ఔషధం అని ...

వంకాయకి గర్వమెక్కువ,
కూరగాయలన్నింటికీ తనే రారాజునని....

అరటికాయకి అభమానం ఏక్కువ,
శాఖాకూర అయిన తనను మాంసంతో పోల్చి లంకమాంసం అంటారని...

బెండకాయకి ఆనందమెక్కువ,
తనను మగువల చేతివేళ్ళతో పోలుస్తారని....

దొండకాయకి ఆందోళనెక్కువ,
కాకి ఎక్కడ తనను ముక్కున పెట్టుకుంటదోనని....

కాకరకాయకి శాంతమెక్కువ,
ఎవరూ ఇష్టపడకపోయినా అందరికీ ఆరోగ్యానిస్తుందిగా....

బంగాళాదుంపకి సహనమెక్కువ,
కూరలకైనా,చిరుతిండ్లకైనా,పూరీకైనా,పానీపూరీకైనా అన్నింటికీ తానే దిక్కు మరి....

గుమ్మడికాయకి గాంభీర్యమెక్కువ,
కూరగాయలన్నీంటినీ కలిపినా కూడా తన బరువుకు తూగలేవని...

అనపకాయకి ఆనందం ఏక్కువ ,
యేలాగయినా అన్నిరకాలుగా తనని తింటారని ...

ఉల్లిపాయకి టెక్కు ఎక్కువ,
తానులేనిదే ఆ కూరగాయలకి రుచి ఎక్కడిదని....

మిర్చికి కోపమెక్కువ,
ముందు నోటినీ,తరువాత కడుపుని మండించేస్తుంది....

కరివేపాకుకి మిడిసిపాటు ఎక్కువ,
తాను కొంచెమైనా కూర సువాసనకి తానే దిక్కుఅని....

బీరకాయకి దిగులెక్కువ,
తనను ఎడాపెడా వాడేస్తారని,పీచుని కూడా వదలరని....

కారెట్ కి బీట్ రూట్ కి హంగామా ఎక్కువ,
తమంతటి రంగు ఎవరికీ లేదని...

ఆఖరిగా పనస పోట్టుకి పరువం ఏక్కువ,
(గ్లామరు హీరోయిను టైపు) ఏలాంటి వాళ్లనైనా సంత్రుప్తి పరుస్తానని...

ఇట్లు...
□□□□□
మీ శాఖాహారాభిలాషి...

(వాట్సాఫ్ యూనివర్సిటీ నుంచి సేకరణ)

మరికొన్ని ప్రత్యేక సంగతులు...

> సరదాగా కాసేపు...

© 2024 Bharath Samachar